జిల్లాలో మహిళా పోలీసులకు ప్రత్యేక యోగా కార్యక్రమాలు 8లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 3, మార్చి 2025 | 8 పేజీలు

మతోన్మాద బీజేపీ ఆగడాలను అరికట్టాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మతోన్మాద బీజేపీ ఆగడాలను అరికట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శత వార్షికోత్సవల సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణంలోని సిపిఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని అయ్యల నాడు చెరువు వద్ద జనసేవదల్ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి హాజరయ్యారు. ఈ సందర్భంగా పి.మురళి మాట్లాడుతూ దేశంలో గాని, రాష్ట్రం లో గాని, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య వాదుల మీద లౌకికవాదుల మీద, అభ్యుదయ వాదుల మీద అనేక రకాలుగా దాడులు చేస్తూ, మతోన్మాదాన్ని ప్రేరేపిస్తున్న దని, ఇటువంటి మతోన్మాద శక్తులు అడ్డుకునేందుకు జనసేన ముందుభాగంలో ఉండాలన్నారు. ప్రకృతి విపత్తుల సమయం లో అదే విధంగా పండుగలు వాతావరణంలో, జన సమూహాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జనసేవ దల్ కార్యకర్తలు ముందుండి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తారన్నారు. కరోనా

2లో

చంద్రబాబు దిశా నిర్దేశం ఫలించేనా..?

- కీలక నేతల పనితీరులో మార్పు అవశ్యం - క్రమశిక్షణ లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు - బాబు మాటలకు కార్యకర్తల్లో నూతన ఉత్సాహం

విశాలాంధ్ర-వెదురుకుప్పం

శనివారం జీడి నెల్లూరు పర్యటన లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు హెూదాలో పార్టీ నేతల కు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ కేడర్ కి దిశా నిర్దేశం చేశారు. ఆ వ్యాఖ్యలు ఆచరణలో ఫలించేనా..? పార్టీ అధినేత ఆదేశాలతో ప్రధానంగా నియోజకవర్గ స్థాయి నేతలు,జిల్లా నేతలు సమన్వయం తో క్షేత్రస్థాయి టిడిపి క్యాడర్‌కి అండగా ఉంటారా అన్నదే ప్రతిచోటా బహిరంగంగా చర్చలు. కొనసాగుతున్న సాగుతున్న హాట్ టాపిక్.

అసలేం జరిగిందంటే..

గంగాధర నెల్లూరు నియోజకవర్గ పునర్విభజన అనంతరం టిడిపి వరుసగా మూడు సార్లు ఓటమి పాలైంది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో డా థామస్ టిడిపి నుంచి సుమారు 27 వేలపై చిలుకు మెజారిటీ విజయం సాధించారు. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి టీడీపీ బోణీ కొట్టి రికార్డు సృష్టించింది. జీడీనెల్లూరు నియోజకవర్గంలో టిడిపి క్యాడర్ ఒక దశలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పొచ్చు. ఈ దపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్యాడర్ లో ఉత్సాహం ఉప్పొంగింది. అయితే నియోజకవర్గం లో టిడిపి నాయకులు మధ్య మండలాల్లో అంతర్గత వర్గ విభేదాలు, ఆధిపత్య పోరు తారాస్థాయికి చేరింది. వీళ్ల వ్యవహారంతో కిందిస్థాయి సీనియర్ కార్యకర్తలు నలిగిపోతున్నామని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేసిన ఘటనలు లేకపోలేదు. ఈ విషయంగా అధిష్టానానికి పిర్యాదులు చేరవేసినట్లు తెలుస్తోంది. సామాన్య కార్యకర్తలు ఎమ్మెల్యే డా థామస్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లాలన్నా మండల స్థాయిలో కీలకంగా అంగభలం, అర్థ భలం దర్పంతో అడ్డుపడుతూ తమను కాదని ఎమ్మెల్యేకి చెబుతారా అంటూ అడ్డుపడుతున్నారు. పైరవీలు చేస్తున్నారు. ఒక దశలో ఏళ్ల తరబడి పార్టీ కోసం శ్రమించిన సామాన్య కార్యకర్తలు ఎమ్మెల్యే ను కలిసి విన్నవించలేని పరిస్థితులు దాపురించాయని వాపోతున్నారు. ఈ క్రమంలో ఎట్టికేలకు ఈ నెల 1న జీడి నెల్లూరులో జరిగిన పార్టీ కేడర్ సమావేశంలో ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యకర్తలను ఉద్దేశించి ఆసక్తికరమైన హామీలు గుప్పించారు. నేతల కంటే తనకు కార్యకర్తలు ముఖ్యం అని వారి కోసం తాను ఎన్ని సార్లు అయినా కలిసి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపడమే తమ బాధ్యత అన్నారు. ఈ నియోజకవర్గంలో అధికారం వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా ఇంచార్జి మంత్రి, జిల్లా అధ్యక్షుడు ఎన్నిసార్లు సమావేశాలు నిర్వహించి కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకున్నారో తెలియడం లేదన్నారు. మొత్తానికి నేతల మధ్య సమన్వయం లేదని స్పష్టం అవుతోందని ఇక నుంచి పనితీరుపై నివేదికలు తెప్పించుకుని సక్రమంగా సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చురకలు అంటించారు. ప్రజలు, కార్యకర్తలు కష్ట

2లో

దేవతలారా... ఇక సెలవు...

- కైలాసగిరి ప్రదక్షణం పరమపవిత్రం
- పోటెత్తిన భక్తజనం
- గతంలో ఎన్నడూ లేనట్టు భారీ ఎత్తున రాక
- దారిపొడవునా దాతలు భక్తులకు అన్నదానాలు..
- మజ్జిగలు పానీయాలు పంపిణీ భక్తులకు స్వయంగా అన్న ప్రసాదం వడ్డించిన బొజ్జల రిషితారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దాదాపు 25 కిలోమీటర్ల ప్రయాణం.. ఒక పక్క నిప్పులు కక్కుతున్న సూరీడు.. మరో పక్క తీవ్రమైన ఎండవేడిమి.. ఇంకోవైపు కాలిపోతున్న పాదాలు.. ఇవన్ని ఏ శివభక్తి ముందు భక్తులను ఏ మాత్రం లెక్కచేయకుండా పోయాయి.. గతంలో కనీవినీ ఎరుగని రీతిలో వేలాది మంది భక్తజనం గిరి ప్రదక్షణకు పోటేత్తారు. ఇసుకేస్తే రాలనంత భక్తజనంతో కైలాసగిరులు పులకించిపోయాయి. శివనామ స్మరణతో దేవదేవుని వెంట భక్తులు ఎంతో భక్తి భావంతో చేసిన ప్రదక్షణ పవిత్రంగా సాగింది. వేలాది మంది భక్తజనం స్వామి, అమ్మవార్ల వెంట నడవగా.. కల్యాణానికి వచ్చిన యక్ష, కిన్నెర, ఋషులను, దేవతలకు తిరిగి వారి చోటుకు పంపి ఘనంగా వీడ్కోలు పలికి మారుమూల పల్లెల్లోని భక్తజనానికి ఆ దేవదేవుడు తమ దర్శన భాగ్యం కల్పించాడు. ఏటా రెండు సార్లు జరిగే ఈ పవిత్ర ఉత్సవాన్ని గిరిప్రదక్షణ అంటారు. ఉత్సవం సందర్భంగా ముందు ఆలయంలోని అలంకార మండపంలో దేవదేవునికి ప్రత్యేక అలంకరణ చేసి పూరాతనమైన బంగారు అభరణాలను సుందరంగా అలంకరించారు. వివాహ మహెూత్సవం పూర్తయిన తర్వాత పార్వతీ దేవీ సిగ్గులు వొలకబోస్తూ స్వామి వారి వెంట నడుస్తూ ముందుకు కదిలారు. శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞానప్రసూనాంబ ఉత్సవమూర్తులను చప్పరాలపై చేర్చి మోతగాళ్లు 23 కిలోమీటర్ల వరకు స్వామి, అమ్మవార్లను మోసుకుంటూ గిరిప్రదక్షణకు తీసుకెళ్లారు. ముందుగా బేరివారి మండపం వద్ద ప్రతి ఏడాది ఆచారం ప్రకారం బేరికులస్తులు అమ్మవారికి నాగవల్లిని అందజేశారు. వేద పండితులు అమ్మవారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జయరాంరావువీధి, ఎన్టీఆర్ నగర్ కాలనీ, తెలుగు గంగ కాలనీ, కైలాసగిరి కాలనీ, రాజీవ్‌నగర్ కాలనీల మీదుగా స్వామి వారి గిరి ప్రదక్షణ సాగింది. అంజూరు మండపం వద్ద స్వామి, అమ్మవార్లను విడిది చేసి శాంతి పూజలు నిర్వహించారు. అనంతరం వెయ్యిలింగాల కోన, వేడాం ప్రాంతాల మీదుగా ఎదురసేవ మండపానికి సాయంత్రం చేరుకున్నారు. ఆలయాధికారులు, అర్చకులు అక్కడకు చేరుకుని స్వామి, అమ్మవార్లకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి నేరుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి తీసుకువచ్చారు. అక్కడ కొంత విరామం తర్వాత స్వామి, అమ్మవార్లు ఊరేగింపు జరిగింది.

ఆలయం ఆధ్వర్యంలో అన్నదానం

శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన

2లో



దిశానిర్దేశం ఫలించేనా..?

(మొదటి పేజీ తరువాయి) సుఖాలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కార దిశగా బాధ్యత తీసుకుంటామని కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదని చెప్పడంతో కార్యకర్తలు ఉత్సహంతో ఉరకలేశారు. కార్యకర్తలు, పార్టీ క్యాడర్ క్రమశిక్షణతో ప్రభుత్వ సేవలు అర్హులైన వారందరికీ అందించేందుకు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. అయితే చంద్రబాబు నాయుడు చేసిన దిశానిర్దేశాలు జనరంజకంగా ఉన్నప్పటికీ నియోజకవర్గం పరిధిలో కీలక బాధ్యతలలో ఉన్న ప్రజాప్రతినిధులు పాటిస్తారా లేక గాలికొదిలేస్తారా అని కిందిస్థాయి క్యాడర్ ఎదురుచూస్తున్న పరిస్థితి. చంద్రబాబు సైతం కాయకల్పం చికిత్స చేసి పార్టీ కేడర్‌కి ఆచరణ రూపంలో భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే పార్టీ కేడర్ కే కాకుండా పార్టీకి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా ఈ నియోజకవర్గంలో ఉన్న వర్గ పోరుపై, పార్టీకి నష్టం వాటిల్లే విధంగా వ్యవహరిస్తున్న వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులు చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నారు. నియోజక వర్గ పరిణామాలు ఇకపై ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

ఆగడాలను అరికట్టాలి

(మొదటి పేజీ తరువాయి) సమయంలో జిల్లా వ్యాప్తంగా అనేక రకాలుగా సేవలు అందించారని చెప్పారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతియ మహాసభల సందర్భంగా పంజాబ్ రాష్ట్రంలోని చండీగర్లో పెద్ద ఎత్తున జన సేవాదళ్ కార్యకర్తలతో కవాతు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ రాష్ట్రంలో కూడా రాష్ట్ర పార్టీ మహాసభలు కూడా జరుగుతున్నందున ప్రతి ఒక్కరు కూడా జనసేనధల్ శిక్షణ తీసుకొని పార్టీకి ప్రజాసంఘాలకి, ఎప్పుడు వెన్నంటే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జనమాల గురవయ్య, జి.శశికుమార్, బి.చలపతి, కత్తి రవి, సిపిఐ జిల్లాసమితి సభ్యులు, రోడ్డ గోపి, మించల శివ కుమార్, వైయస్ మనీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్.ప్రవీణ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జై కృష్ణ, ఎం.రామకృష్ణ, తొండు మల్లికార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మునీచందు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు మురళి, జనార్ధన్, ఎస్టియు నాయకులు మురళి, దేవేంద్ర, వెంకటేష్ విద్యార్థులు, యువకులు, ప్రజా సంఘల నాయకులు పాల్గొన్నారు.

మెదడు వ్యాధి వల్ల అనారోగ్యంతో బాధపడుతున్న నా బిడ్డను కాపాడండి

...ఓ తల్లీ ఆవేదన

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో కేఎం అగ్రహారం అంగన్వాడి కేంద్రంలో టీచర్ గా పని చేసే అంబికా తనయుడు చిరంజీవి (27) జనవరి నెల 17వ తేదీన నిద్ర మత్తు లో మంచం నుంచి నేలపై పడడంతో మెదడులోని నరం కట్ అయ్యి రక్త సరఫరా ఆగి గడ్డకట్టడం జరిగింది. దీంతో ఆకస్మాత్తుగా ఆరోగ్య సమస్య తో తిరుపతిలోని ఓ ప్రముఖ ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి వైద్యం అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని విజయ ప్రైవేట్ హాస్పిటల్ క్షతగాత్రుడు చిరంజీవికి మెదడుకు సంబంధించిన ఆపరేషన్ అయ్యిందని ఇప్పటికే సుమారుగా 20 లక్షలు ఖర్చుయిందన్నారు. అయితే క్షతగాత్రునికి మరో ఆపరేషన్ చేయాలనీ డాక్టర్స్ చెప్పారని దానికి సుమారుగా 15 నుంచి 20 లక్షల వరకు ఖర్చు అవుతుందని అన్నారు. తమ కుమారుడు వైద్యం నిమిత్తం కోసం ఇంటిని సైతం అమ్ముకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మీడియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే భాను ప్రకాష్ ఆదుకోవాలన్నారు. దాతలు మానవతా దృక్పథంతో తమకు తోచిన సహాయం చేయాలని కోరారు. సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్ క్షతగాత్రుని తల్లి యం. అంబికా 9505572736 ఫోన్ పే నెం. 9908165911.

దేవతలారా.. ఇక సెలవు..

(మొదటి పేజీ తరువాయి) కార్యక్రమాన్ని నిర్వహించారు. అంజూరు మండపం వద్ద మోతగాళ్లతో పాటు స్థానికులకు కూడా ఆలయాధికారులు భోజనాలు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామి, అమ్మవార్లను మోసిన మోతగాళ్లతో పాటు స్థానికులకు ప్రత్యేకంగా భోజనాలు ఏర్పాటు చేసి స్వయంగా రిషితారెడ్డి వడ్డించారు.

దాతలకు జేజేలు

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది గిరి ప్రదక్షణకు భక్తులు పోటేత్తారు. దారిపొడవునా దాతలు భక్తులకు అన్నదానం, మజ్జిగ, నీటి ప్యాకెట్లు పంపిణీ చేశారు. గిరి ప్రదక్షణ మార్గంలో భారీ ఎత్తున షామీయానాలు ఏర్పాటు చేసిన దాతలు భక్తులకు సేవలందించారు. కొందరు దాతలు ట్రాక్టర్లకు కర్బూజాలు, పుచ్చకాయలు తెచ్చి కోసి మరీ భక్తులకు అందజేయడం కనిపించింది. భారీ ఎత్తున వాహనాలు, భక్తులు రావడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు సైతం ఈ స్థాయిలో భక్తులు వస్తారని ముందుగా ఊహించలేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఎండను సైతం లెక్కచేయకుండా భక్తులు రోడ్డుపై స్వామి, అమ్మవార్ల కోసం ఎదురుచూడటం కనిపించింది. ఆలయాధికారులు ప్రైవేటు బస్సులను ఏర్పాటు చేసి ఉంటే ఎంతో మంది భక్తులకు సౌకర్యంగా ఉండేది. ఆలయ ఈవో బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఈఈ మురళీదర్‌రెడ్డి, ఆలయ ఏఈఓ లు, ఆలయాధికారులు, అర్చకులు, వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు.

అశ్వ, సింహవాహనాలపై దేవదేవుడు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి, అమ్మవార్లు అశ్వ, సింహవాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు. గిరి ప్రదక్షణకు వెళ్లిన స్వామి, వారు నేరుగా ఆలయంలోకి చేరుకుని సేద తీరిన అనంతరం ప్రత్యేక పూజల తర్వాత నాలుగువీధుల్లో ఊరేగారు.

8 నుండి 12వ తేదీ వరకు

తుడా టవర్స్ లోని రెసిడెన్షియల్ ఫ్లాట్స్ ఈ-వేలం

విశాలాంధ్ర-తిరుపతి: ఈ నెల 8 నుండి 12 వరకు తుడా టవర్స్ లోని రెసిడెన్షియల్ ఫ్లాట్స్ ఆన్ లైన్ నందు ఈ -వేలం ప్రక్రియ నిర్వహించ బడుతుందని తుడా వైస్ చైర్మన్ ఎన్.మౌర్య ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి పట్టణములోని అన్నమయ్య సర్కిల్ మరియు ఎయిర్ బైపాస్ రోడ్డు సమీపములో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థచే ప్రతిష్టాత్మకంగా జి+13 అంతస్తులతో లితుడా టవర్స్‌లి భవన నిర్మాణాన్ని 3.60 ఎకరాలలో, 8,28,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూ.345 కోట్ల అంచనా వ్యయంతో 2023 సంవత్సరంలో అన్ని ప్రభుత్వ అనుమతులతో (ఎయిర్‌పోర్టు అథారిటీ, అగ్నిమాపకశాఖ, రేర) నిర్మాణం చేపట్టడం జరిగినదని, ఇప్పటి వరకు 6 అంతస్తులలో నిర్మాణ పనులు పూర్తయి 7వ అంతస్తు నిర్మాణము పురోగతిలో ఉన్నదని తెలిపారు. ఈ నిర్మాణము 2026 ఏప్రిల్ మాసంలోపు పూర్తి చేయుటకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నిర్మాణంలో రెసిడెన్షియల్ ఫ్లాట్స్ తో పాటు వాణిజ్య మరియు కార్యాలయాల అవసరాలకు కూడా నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఇందులో బేస్మెంట్ పార్కింగ్ సదుపాయం కొరకు, గ్రౌండ్, మొదటి అంతస్తులో దాదాపు 1,20,000 చ.అడుగుల విస్తీర్ణములో వాణిజ్య సదుపాయం కొరకు, రెండవ అంతస్తు నుండి 5వ అంతస్తులో దాదాపు 90,000 చ.అడుగుల విస్తీర్ణములో వివిధ కార్యాలయాల సదుపాయాల కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అలాగే నివాస గృహాలకు సంబంధించి 2వ అంతస్తు నుండి 13 వ అంతస్తు వరకు 1235 చ.అడుగుల 2బిహెచ్‌కె ఫ్లాట్స్ - 46, అలాగే 1900 చ.అడుగుల 3 బిహెచ్‌కె ఫ్లాట్స్ - 152 మరియు 3740 చ.అడుగుల 4 బిహెచ్‌కె ఫ్లాట్స్ - 32 వెరసి మొత్తం 230 నివాస భవనముల నిర్మాణాలు జరుతున్నాయని, అలాగే నివాసితులకు స్విమ్మింగ్ పూల్, జిమ్, షటిల్ కోర్ట్, ల్యాండ్ స్కేపింగ్ పోడియం, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, రెస్టారెంట్ మొదలగు ఆధునిక సౌక్యరములతో పాటు రెసిడెన్షియల్, వాణిజ్య భవనములకు ప్రత్యేక ఎంట్రీ మరియు ఎగ్జిట్ వసతిని కల్పించడం జరుగుతోందని అన్నారు. తగిన వసతులతోపాటు ఇక్కడి నుండి తక్కువ సమయంలో రైల్వే స్టేషన్, బస్టాండ్ మరియు నేషనల్ హైవే వంటి ప్రాంతాలు చేరడానికి అత్యంత అనువుగా ఈ తుడా టవర్స్ ఉన్నాయని తెలిపారు. ఈ తుడా టవర్స్ లోని రెసిడెన్షియల్ ఫ్లాట్స్ కు ఆన్లైన్ పద్ధతిలో ఈ -వేలం ప్రక్రియ మార్చి నెల 8వ తేది నుండి 12వ వరకు నిర్వహించబడుతుందని, ఆసక్తి కలవారు పాల్గొనవచ్చునని మరియు తుడా టవర్స్ నందు నిర్మించిన మోడల్ ఫ్లాట్స్‌ను పరిశీలించవచ్చునని తెలిపారు. ఇతర వివరాల కొరకు tudaap.in మరియు tudatowers.in వెబ్సైట్స్ నందు పరిశీలించవచ్చని దినదినాభివృద్ధి చెందుతున్న తిరుపతి నగరంలో తుడా సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ భవన నిర్మాణము ప్రభుత్వ నిబంధనలతో పాటు అన్ని నాణ్యతా ప్రమాణాలతో నిర్ణయించిన కాలవ్యవధిలో పూర్తి చేయటానికి అవసరమైన చర్యలు తీసుకుంటు న్నామని తుడా విసి ఆ ప్రకటనలో తెలిపారు.

In the Court of the Civil Judge (Junior Division) of Satyavedu.
I.A.No.431/2022 / O.S.No. 40/2022
Between:
Smt. K. Gopalamma (deid) ..Plaintiff
and
Kaaki Gurunadham .. Defendant
To
Kaaki Gurunadham, S/o K. Chinna Guruvaiah, residing at Kaarani Mitta Village, B.N. Kandriga Mandal, Tirupati District, A.P
NOTICE RESPONDENT
Whereas the Petitioner/ Proposed plaintiff has instituted a petition under order 22 Rule 4 CPC against you for bring him as LR of his mother K. Gopalamma in the suit you are here by summoned to appear before the court in person or by a pleader on 06. 03.2025 at 10.30 A.M. to answer the claim. In default of your appearance on the day before Honorable Court the petition will be heard and determined in your absence.
//By Order//
P.D.Venkateswarlu, B.Sc., BL., Advocate, Sathyavedu Advocate for Petitioner/ Proposed Plaintiff

పాస్‌బుక్కు దారపోయినది

పోతుగుంట భారతి భర్త లేట్ పోతు గుంట భాస్కర్ నాయుడు ఎగువ కొణతనేరి గ్రామము, తొట్టంబేడు మండలం తిరుపతి జిల్లా లో నివసించు మేము మా గ్రామం నుండి శ్రీకాళహస్తి కి వచ్చు చుండగా మా పట్టా దారుని **పాస్ బుక్ నెంబర్ 524** భాస్కర్ నాయుడు గారి పేరుపై ఉన్న పాస్ బుక్, మరియు టైటిల్ డీడ్ దారిపోయినది దొరికినవారు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కి తెలుపగలరు.

కాంటాక్ట్ సెల్ నెం. **88862 68888**

ఘనంగా మైలేరు పండుగ

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం జాలారి పల్లెలో మైలేరు పండుగను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఈ పండుగను జరుపుకుంటున్నారు. ప్రతి ఆదివారం ఒక గ్రామంలో గ్రామ పెద్దలు కమిటీలుగా ఏర్పడి ఈ పండుగను జరుపుకుంటున్నారు. మండల కేంద్రంతో పాటు పాతపేట, లక్కనపల్లి, ఆలపల్లి, జాలారిపల్లిలలో ఈ పండుగను జరుపుకున్నారు. జోరుగా పరుగు తీసే ఎద్దులకు 50వేల రూపాయల వరకు బహుమతిగా ఇస్తున్నారు. ధైర్య సాహసాలకు నిదర్శనమైన ఈ పండుగను ఈ మండల ప్రజలు ఎంతో సరదాగా జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

నేడు బీసీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 3వ తేదీ సోమవారం ఉదయం 10.30నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పురపాలక శాఖ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమిషనరు బీవీఎస్ గిరికుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఇంటర్వ్యూలకు బ్యాంకు మేనేజర్లు హాజరు అవుతారన్నారు. దరఖాస్తు దారులు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, బ్యాంకు పాసుపుస్తకం, జనన ధృవీకరణ పత్రం, పాస్ పోర్టు సైజు ఫోటోలు తమ వెంట తీసుకుని రావాలని ఆయన సూచించారు. ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో పాటు రెండు సెట్లు జిరాక్స్ ప్రతులు కూడా తీసుకు రావాలని కమిషనరు గిరికుమార్ తెలిపారు.

పరీక్ష సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని బనిగి సాహెబ్ పేటలోని జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాల నందు రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లక్ష్యాన్నించుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి దాతగా క్లబ్ జోనల్ సెక్రెటరీ ధనుంజయ రెడ్డి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ చోళవరం గిరిబాబు, రొటేరియన్స్ సనత్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, సిద్దారెడ్డి, హరినాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ అంజనీ తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు కవర్లు పంపిణీ

విశాలాంధ్ర-గంగవరం: మామిడి రైతులకు కవర్లు రాయతీ పై పంపిణీ చేస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారి వర ప్రసాద్ తెలిపారు. అవసరమైన రైతులు రైతుసేవ కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. రాయతీ పై రూ.1 కి పంపిణీ చేస్తామన్నారు.

దేవాలయ అభివృద్ధికి ఎనలేని కృషి

గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: అళఘనాథ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి సొంత నిధులతో వాహనశాల, అర్చక నివాసం, వంటశాల నూతన భవనాల నిర్మించడం అభినందనీయమని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని శ్రీ అళఘనాథ స్వామి దేవస్థానం లో పాలకమండలి మాజీ చైర్మన్ బొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి దాతృత్వం 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన వాహన శాల అర్చక నివాసం వంటశాలను ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రారంభించారు. దేవస్థానానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి అర్చకులు మాజీ చైర్మన్ పలువురు ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని అలాగే ఎంతోమంది పేదవారిని చదివిస్తున్నారని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని దేవాలయాలన్నిటిని మరింత అభివృద్ధి పరుస్తామని పట్టణ అభివృద్ధికి సహకరించే వారందరికీ మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈవో శశాంక్, బొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి, డాక్టర్ జనార్దన్ రెడ్డి, ముని గిరీష్, దశరథరామిరెడ్డి, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, రవీందర్ రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘం అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ సందర్భంగా కొండచుట్టు బంగారమ్మ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బంగారమ్మ దేవాలయం వద్ద కొండచుట్టు ఆదివారం వేడుకగా జరిగింది. ఈ వేడుకలను తిలకించేందుకు వచ్చిన భక్తులకు భక్తులకు బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘం వారు భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎన్.వనమాలినాయుడు, ఉపాధ్యక్షులు ఎం.మనోహర్, ప్రధానకార్యదర్శి కొనుగూరు, శ్రీనివాసులు, కోశాధికారి పి.మాధవయ్య, కార్యవర్గ సభ్యులు బి.సోమశేఖర్ నాయుడు, పి.లీలామోహన్, కె.వి.రమణారెడ్డి, సి.గోవిందస్వామి, ఆర్. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గిరిప్రదక్షిణ వేడుకలకు హాజరైన బొజ్జల రిషితారెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ముక్కంటి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గిరి ప్రదక్షణ వేడుకలలో పాలుపంచుకున్న శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డికి గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం కొండమిట్టలోని గాండ్ల కులస్తుల ఆధ్వర్యంలో శివపార్వతుల విడిది మండపం వద్ద ప్రతి ఏడాది లాగే శివపార్వతుల దంపతులు మండపం వద్ద ఆశీనులై పూజలు అందుకొని తిరిగి గిరి ప్రదక్షణ చెయ్యడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ ఏడాది శివపార్వతుల వెంటగిరి ప్రదక్షణలో శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు పాల్గొన్నారు. కొండమిట్ట లోని గాండ్ల విడిది మండపం వద్ద శ్రీకాళహస్తి గాండ్ల సంక్షేమ సంఘం తరపున బొజ్జల రిషితా రెడ్డికి గాండ్ల సంక్షేమ సంఘం సభ్యులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వంజవాకం గురుదశరథన్, బిఆర్ రాజెంద్ర, కన్నావరం కుమార్, నెమళ్ళూరు బుజ్జి, గాండ్ల కుమార్, ఆర్ముగం, గోపాల్, రామచంద్రయ్య, ప్రకాష్, శరవణ, గురవయ్య, మణి, సుబ్రమణ్యం, రాజ, చిరంజీవి, ధరణి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక సెల్

కమిషనర్ పి.నరసింహ ప్రసాద్

విశాలాంధ్ర-చిత్తూరు: వేసవి నేపథ్యంలో చిత్తూరు నగరపాలక పరిధిలో నీటి సమస్య పరిష్కారం కోసం నగరపాలక కార్యాలయంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పి నరసింహ ప్రసాద్ తెలిపారు. నగరపాలక పరిధిలోని వార్డుల్లో ఎక్కడైనా నీటి సమస్య ఉంటే నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెల్ నెంబర్ 9849907885 కు ఫోన్ కాల్ లేదా వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ తెలిపారు. వేసవిలో నగరంలో నీటి సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కారు ఢీ కొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామ పరిధిలోని మెయిన్ రోడ్డు వద్ద ఉన్న ఓ దాబా సమీపంలో కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గూడూరు రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు చెన్నూరు కాపు వీధికి చెందిన అల్లూరు మురళీ రెడ్డి, శ్రీకి రెడ్డి రమణ రెడ్డి లు ఉదయాన్నే వాకింగ్ కు వెళ్ళగా గూడూరు వైపు కి వెళ్తున్న కారు ఢీ కొనడంతో అల్లూరు మురళీ రెడ్డి (58) మృతి చెందారు. శ్రీ కి రెడ్డి రమణ రెడ్డి కి తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. దీంతో ఆయనను మెరుగైన వైద్యం కోసం నెల్లూరు లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. మృత దేహాన్ని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడుకి భార్య, కూతురు ఉన్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అందరిని ఆప్యాయంగా పలకరించే మురళి రెడ్డి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నాటు సారా మరియు డ్రగ్స్ అరికట్టడమే లక్ష్యం

చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ తిరుపతి ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణ వనం మండలం తిరువత్యం గ్రామం నందు శనివారం సాయంత్రం చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ జిల్లా తిరుపతి ఎక్సైజ్ శాఖ సూపర్నెంట్ నాగమల్లేశ్వర్ రెడ్డి అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో తిరవట్టం గ్రామంలో నాటు సారా డ్రగ్స్ పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయ 2.0లో భాగంగా నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ముఖ్య ఉద్దేశమన్నారు. నాటు సారా, గంజాయి అరికట్టడానికి గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ నాటు సారాను అరికట్టడానికి పూర్తిగా మానేశామని మా బిడ్డలకి మంచి ఉద్యోగాలు కల్పించాలని డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించాలని కోరారు. మేము అందరూ సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఎక్సైజ్ ఎస్ఐ శివప్రసాద్ భాష పుత్తూరు అటవీ శాఖ అధికారులు హెడ్ కానిస్టేబుల్ రవి ఏఎస్ఐ జయరాం నాయక్ గ్రామపంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్ గ్రామ సర్పంచ్ నాగూర్ మాజీ సర్పంచ్ తిరువంగడం మండల నాయకుడు సొరకాయలు మహిళా కానిస్టేబుల్ గ్రామ కార్యదర్శి తిరుమలయ్య పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

- మాజీ జడ్పీటీసీ మునిస్వామి

విశాలాంధ్ర-రామకుప్పం: ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు మాజీ జడ్పీటీసీ మునస్వామి లు పేర్కొన్నారు బళ్ళ గ్రామ పంచాయతీ హైస్కూల్ ఆవరణలో ఆదివారం శ్రీ ప్రియా నర్సింగ్ హోం అధినేత డాక్టర్ సుధీర్ మరియు స్థానిక శ్రీ బాలమురుగన్ దేవాలయ అభివృద్ధి కమిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో వివిధ జబ్బుల తో పాటు గుండె జబ్బులు అధిక రక్త పోటు చక్కెర వ్యాధి తదితర జబ్బుల తో బాధపడుతున్న సుమారు మూడు వందల మంది కి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని వారిలో సుమారు 50 మందికి శస్త్ర చికిత్సకు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా శ్రీ ప్రియా నర్సింగ్ హోం కు రెఫర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు కార్యక్రమంలో శ్రీ ప్రియా నర్సింగ్ హోం అధినేత డాక్టర్ సుధీర్ , మరియు ఆసుపత్రి సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, సీతాపతి, చిన్నికృష్ణ, చలపతి, మరియు నియోజకవర్గ వైద్య విభాగ అధ్యక్షులు ప్రశాంత్, క్లస్టర్ ఇంచార్జ్ లు యూనిట్ ఇంచార్జ్లు, మరియు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

జయంపు గణేష్ యూత్

విశాలాంధ్ర-బాలాయపల్లి: గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు జయంపు గణేష్ యూత్ సభ్యులు తెలిపారు.ఆదివారం బాలాయపల్లి మండలం జయంపు గ్రామం లో సిద్ధార్థ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల గ్రామీణ ప్రజలు నిర్లక్ష్యం, అజాగ్రత్తగా వ్యవహరిస్తారని, వారికి అవగాహన కల్పించేందుకు తరచూ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు, వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిద్ధార్థ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారికి జయంపు గణేష్ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తలమంచి వినోద్ కుమార్ రెడ్డి, డాక్టర్ దువ్వూరు లక్ష్మి సుధ, ఎంపిపి గూడూరు భాస్కర్ రెడ్డి, జయంపు. గురునాదం ముంగర నరేంద్ర, బొలిగర్ల పెంచలయ్య యాదవ్ గౌతమ్, మహేంద్ర, కార్తీక్, ముకుంద, రాజా, భానురెడ్డి, అక్రమ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: రైతుల దగ్గర దళారులు, మిల్లర్ల యజమానులు ధాన్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు చేపడతామని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులు ఎంతో పెట్టుబడులు పెట్టి వరి ధాన్యం పండిస్తారు అన్నారు. సుమారుగా ఎకరాకు 35 వేల రుపాయలు పెట్టుబడులు అవుతున్నాయనీ తెలిపారు. ధాన్యం పండించిన రైతుకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పిస్తుంటే, మధ్యలో దళారులు, మిల్లర్ల యజమానులు రైతుల దగ్గర తక్కువ ధరకు కొనుగోలు చేసి మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం రైతులకు పుట్టికి 19,750 రుపాయలు అందిస్తుంటే మధ్యలో దళారులు, మిల్లర్ల యజమానులు పుట్టికు రూ.17 వేలు మాత్రమే అని రైతులను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరకు మాత్రమే రైతుల దగ్గర దళారులు, మిల్లర్ల యజమానులు కొనుగోలు చేయాలన్నారు. రైతులను మోసం చేస్తే మాత్రం దళరులపైన, మిల్లర్ల యజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు.

విశిష్ట సేవలు అందించిన మహిళలకు పురస్కారాలు

విశాలాంధ్ర-చిత్తూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మన సంస్కృతి కళా సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు పురస్కారాలను అందజేశారు. చిత్తూరు నగరంలోని విజయం డిగ్రీ కాలేజీ ప్రాంగణంలో ఈ కార్యక్రమంలో నిర్వహించారు. మురిపూడి మునెమ్మ, మురుపూడి రామచంద్ర నాయుడు మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 50 మంది మహిళా మూర్తులను సత్కరించి వారికి పురస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్ పర్సన్ కటారి హేమలత. ప్రముఖ వైద్యురాలు రామలక్ష్మమ్మ, విజయం విద్యా సంస్థల ప్రతినిధి శైలజ మూర్తి, ప్రముఖ కవులు అరుణకుమారి సహదేవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో బాలుడు మృతి

విశాలాంధ్ర-చిత్తూరు: కరెంట్ షాక్‌తో బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం గంగాధర్ నెల్లూరు మండలంలో చోటుచేసుకుంది. గంగాధర్ నెల్లూరు మండలం కట్ట కింద పల్లెకు చెందిన సూరి (13) అనే బాలుడు మైకును తాకడంతో విద్యుత్ శాఖకు గురయ్యాడు. స్థానికులు చికిత్స నిమిత్తం చిత్తూరు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆ బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

తండ్రి జ్ఞాపకార్థం పాఠశాలలో భోజనశాల నిర్మాణం

విశాలాంధ్ర-పూతలపట్టు: పి చంద్రశేఖర్ నాయుడు తాను చదువుకున్న పాఠశాలలో పిల్లల కోసం భోజనశాల నిర్మాణానికి అంగీకారం తెలిపి నిర్మించ తలపెట్టారు. పి చంద్రశేఖర్ నాయుడు ఆకనంబట్టు వారి కుటుంబ సభ్యులు తండ్రి గారి జ్ఞాపకార్థం తాను చదువుకున్న పూతలపట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 3వ తేదీ ఉదయం 6 గంటల పైగా 7 గంటలలోగా శుభ ముహూర్తమున భోజనశాల నిర్మాణానికి పునాదిరాయి వేయుచున్నారు. ఈ సందర్భముగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ (1982-83) సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థి మన పాఠశాలలలో తండ్రి గారి జ్ఞాపకార్థముగా భోజనశాలను నిర్మించతలపెట్టారు. ఈ కార్యక్రమమునకు వారి కుటుంబ సభ్యులు తనతో చదువుకున్న మిత్రులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఉపాధ్యాయని ఉపాధ్యాయ బృందము హాజరుకావాలని కోరుచున్నాము. ఇలాంటి గొప్ప కార్యక్రమము చేపట్టినందుకు పి.చంద్రశేఖర్ నాయుడుకి మా ప్రత్యేక అభినందనలు.

ముగ్గురు గంజాయి స్మగ్లర్లు అరెస్ట్

10 కేజీల గంజాయి, ఒక సెల్ ఫోన్ స్వాధీనం

విశాలాంధ్ర-తడ: మండల పరిధి లోని తడ జాతీయ రహదారి శ్రీ సిటీ జీరో పాయింట్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న తమిళనాడుకు చెందిన ముగ్గురు యువకులు వివిధ బ్యాగులలో తమిళనాడుకు గంజాయి తరలించేందుకు తచ్చాడు తుండగా తడ పోలీసులు అనుమానం తో వారిని తనిఖీలు చేయగా వారి వద్ద నుండి 10 కేజీల గంజాయిని, ఒక సెల్ ఫోన్‌ను స్వాధీన పరుచుకున్నారు.పోలీసుల సమాచారం మేరకు తిరుపతి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, తిరుపతి అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు కే.రవి మనోహరాచారి సూచనల మేరకు నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పర్యవేక్షణలో, సూళ్లూరుపేట సీఐ మురళి కృష్ణ తడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కొండప నాయుడుకి రాబడిన సమాచారం మేరకు తడ పోలీస్ సిబ్బంది సహకారముతో తిరుపతి జిల్లా, తడ మండలం శ్రీ సిటి జీరో పాయింట్ వద్ద వివిధ రకాల బ్యాగులలో గంజాయిని చెన్నైకి తీసుకుపోవడానికి సిద్ధంగా వున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారిని విచారించి, వారి వద్ద నుంచి సుమారు ఒక లక్ష విలువ గల 10 కేజీల గంజాయిని, ఒక వీవో సెల్ ఫోన్‌ను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేశామని పట్టుబడ్డ తమిళనాడు చెందిన ముద్దాయిలు చెన్నై ముంగంబాక్కం చెందిన వడివేలు, తిరువళ్ళూరు జిల్లా తీరుంద్రపూరు చెందిన హరీష్, చెన్నై నుంగంబాక్కం చెందిన కార్తికేయన్ అనే ముద్దాయిలను పట్టుకొని అరెస్టు చేయడములో ప్రతిభ కనబరిచిన సూళ్లూరుపేట సీఐ మురళి కృష్ణ, తడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే.కొండప నాయుడు మరియు వారి సిబ్బందిని అభినందించి రివార్డ్ రోల్ కొరకు ఉన్నతాధికారులకి ప్రతిపాదనలు పంపడమైనది అని డీఎస్పీ పేర్కొన్నారు.

నిరాశ్రయులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-బుచ్చి నాయుడు కండ్రిగ: నిరాశ నిస్సహాయ స్థితిలో ఉన్న పేదలకు దుస్తులు పంపిణీ చేయడం సి.ఎస్.ఐ క్రైస్తవ సేవ తత్వానికి చెందుతుందని రెవ. పి జోష్ పేర్కొన్నారు. మండలంలోని కాంపాళ్యం గ్రామంలో ఉన్న చెన్నై ప్రాంతానికి చెందిన, సి.ఎస్.ఐ మందిరంలో ఆదివారం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. స్థానిక సి.ఎస్.ఐ పాస్టర్ ఆశీర్వాదం చొరవతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జోష్ మాట్లాడుతూ నిరుపేదలకు సహాయం చేయడం మానవ సేవే మాధవసేవ క్రైస్తవులకు మాత్రమే చెలుతుందన్నారు. నిరుపేదలకు తోచిన రీతిన సాయ మందించడం లోనే ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదు ఎందరికి సాయం చేశామన్నదే ముఖ్యమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి తోడ్పాటు అందిస్తుందని వారు అన్నారు. మండలంలోని అరిగిల కండ్రిగ, వి.ఎస్.పురం, కాటూరు గ్రామాలలోని ఎస్టీలకు,వితంతువులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులకు, వరదయ్యపాలెం మండలంలోని జె. సి. ఆర్ కాలనీలో గిరిజనులకు 100 మందికి సుమారుగా లక్ష రూపాయల మేరకు చీరలు, లుంగీలు, చిన్నపిల్లలకు వస్త్రాలు, బిర్యానీ, స్వీట్స్ పంపిణీ చేశారు, రెవ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా వికలాంగులకు, నిరాశరాయులకు వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు అందించి సేవా గుణం కలిగి ఉండాలని కోరారు. పాస్టర్లు ఆశీర్వాదం, భాస్కర్, ఉపదేశకులు వేలూరు విల్సన్, ఎం.లూకశ్వర్, చెన్నై ప్రాంతాన్ని చెందిన సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నారాయణ స్కూల్లో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం లోని నారాయణ స్కూల్ నందు 10 వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేయగా విద్యార్థుల ప్రార్థన గీతంతో ప్రారంభమైంది. అనంతరం విద్యార్థుల ఆనంద ఉత్సవ ఉత్సవాల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు లను విశేషంగా ఆకర్షిస్తున్నాయి ఈ సందర్భంగా పరీక్షలు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏజీఎం డాక్టర్ శ్రీనివాసులు సర్టిఫికెట్స్ మెడల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ఐ సురేష్, ప్రిన్సిపల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఉన్న తక్కువ సమయాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివి స్టేట్ ర్యాంకులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం ఆలపల్లి పంచాయతీ గ్రామానికి చెందిన తులసమ్మ, రవితేజ, పవన్ కళ్యాణ్ అనే ముగ్గురు శాంతిపురం మఠం వద్ద శనివారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనాన్ని లారీ గుద్దడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. పవన్ కళ్యాణ్ శనివారం రాత్రి పిఈఎస్ కుప్పం హాస్పిటల్ లో మరణించారు. ఒకే ఊరి నుండి ముగ్గురు మరణించడం ఆ గ్రామంలో విషాదాన్ని మిగిల్చింది. లారీ డ్రైవర్ మద్యం సేవించి లారీ నడపడంతో ఈ ప్రమాదం జరిగిందని శాంతిపురం పోలీసు వారు తెలియజేస్తున్నారు. వివరాల్లోకి వెళితే తులసమ్మ స్వగ్రామానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో వస్తుండగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తున్నది. ఆదివారం సాయంత్రం వీరి మృతదేహాలకు మూగనపల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కోటేశ్వరరావు బాబు చేతుల మీదుగా

ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యావసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హెల్పింగ్ హాండ్స్ ద్వారా దివ్యాంగులకు పంపిణి చేసే నిత్యవసర సరుకులను సంఘ సేవకులు శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ కోటేశ్వర బాబు బాబు చేతుల మీదుగా ప్రత్యేక ప్రతిభావంతులకు ఆదివారం పంపిణి చేశారు. హెల్పింగ్ హాండ్స్ 159 వ నెల దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వై. కోటేశ్వరబాబుకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాష, న్యాయవాదులు రమేష్ బాబు, రాజేశ్వరరావులు స్వాగతం పలికి సాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథి కోటేశ్వర బాబు చేతుల మీదుగా ప్రత్యేక ప్రతిభావంతులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరబాబు మాట్లాడుతూ పేదలకు సాయం చేస్తున్న మునీర్ భాష కు అభినందనలు తెలిపారు. ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సంస్థ వ్యవస్థాపకులు మునీర్ భాషా మాట్లాడుతూ ఆంధ్ర శ్రీ అవార్డు గ్రహీత ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటేశ్వర బాబు కరోనా సమయంలో ప్రజలకు తన వంతు సాయం చేశారని, అంతేకాకుండా మూగజీవాల ఆకలి తీర్చడానికి ఆయన చేసిన కృషి ఎనలేనిది అన్నారు. పదోతరగతి విద్యార్థులకు పరీక్షల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయిలో విద్యాసామాగ్రి అందిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పేదలకు తనవంతు సాయం అందించడంలో ప్రతి ఒక్కరూ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటేశ్వరరావు బాబును ఆదర్శంగా తీసుకోవాలని వక్తలు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు, తదితరులు, పాల్గొన్నారు.

చకచకా లింకు బస్టాండు

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి : మండల కేంద్రంలో నిర్మించబడుతున్న బెంగళూరు టు చెన్నై లింకు బస్టాండ్ పనులు చకచగా జరిగిపోతున్నాయి. ఈ సంవత్సరం చివరి కల్లా ఈ బస్టాండు పూర్తి చేయాలనే సంకల్పంతో రోడ్డు నిర్మాణసిబ్బంది ఉన్నట్లు తెలుస్తుంది. ఈ బస్టాండ్ పుణ్యమా అని రియల్ ఎస్టేట్ దందా ఊపందుకుంది. మండల కేంద్రంలో నాలుగు అంతస్తుల భవనాలు ఎక్స్ప్రెస్ హైవేకు పోటీగా నిర్మితమవుతున్నాయి. చుట్టుపక్కల పల్లెల్లోని స్థలాలకు గిరాకీ అమంతం పెరిగిపోతున్నది. రెవిన్యూ ఆఫీసులో కాకుండా పలమనేరు రిజిస్ట్రేషన్ ఆఫీస్ లో మండల రిజిస్ట్రేషన్లు ఎక్కువగా నమోదు అవుతున్నాయి.రాబోయే కాలంలో మండల కేంద్రం ఆర్థికంగా, జనాభా పరంగా, వ్యాపార పరంగా అభివృద్ధి చెందుతుందని పలువు తెలియజేస్తున్నారు. ఈ కారణం వల్ల పెద్ద రెవెన్యూ సెటిల్మెంట్లు కాకుండా చిన్నాచితకా సెటిల్మెంట్లు కూడా రెవెన్యూ సిబ్బందికి తలనొప్పిగా మారుతోంది. 60 ,70 సంవత్సరాలకు ముందు సెటిలైన ఆస్తులపై కూడా ఇటు రెవెన్యూ సిబ్బంది వద్దకు వచ్చి తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. కోర్టుల మెట్లు కూడా ఎక్కుతున్నారు.

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామసముద్రం: విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో జరిగింది స్థానికుల కథనం మేరకు వివరాలు మండలంలోని మాలేనత్తం పంచాయతీ కుప్పనపల్లి గ్రామానికి చెందిన గంగులప్ప (65) చింత చెట్లలో కాయలు రాలిపేందుకు రామసముద్రం చెందిన వ్యక్తికి కూలీగా వెళ్ళాడు కుదురు చీమలపల్లి వద్ద చింత చెట్లలో కాయలు రాలుపుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు పై పడి మృతి చెందాడు మృతుడు గంగులప్ప చేతిలోని ఒంకి కింద కాయలు ఏరుతున్న ప్రమీలంపై పడడంతో ఆమెకు కాలికి తీవ్ర గాయాల య్యాయి స్థానికులు వెంటనే ప్రమీ రమ్మను చికిత్స నిమిత్తం 108వాహనంలో పుంగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు రామసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సినీ నటుడు, తిరుపతి దొరైను సన్మానించిన షేక్ ఫరీద్ బాబా, సిద్దయ్య

విశాలాంధ్ర-రేణిగుంట: తితిదేలో ఆర్ దొర స్వామిగా సేవలందించి మంచి పేరు తెచ్చుకొని పదవీ విరమణ పొందిన తర్వాత కళా రంగంపై తనకున్న మక్కువతో తిరుపతి దొరైగా అందరికీ సుపరిచితుడు అయినాడు. 1984 నుంచి రేడియో ఆర్టిస్టుగా, తన గొంతును శ్రోతలకు వినిపిస్తూ అందరి మన్ననలను పొందాడు. అంతేకాకుండా అనేక సీరియల్స్ లోను, సినిమాలలోను నటిస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నాడు. రేణిగుంటకు చెందిన ఎంఏ జబ్బార్ ట్రస్ట్ వ్యవస్థాపకులు షేక్ పరిద్ బాబా, భారత్ యానాది గిరిజన సంఘం జాతీయ అధ్యక్షులు సిద్దయ్య పువ్వుల ఆదివారం తిరుపతిలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సాలువతో సత్కరించారు. ఆయనకు మరిన్ని గొప్ప అవకాశాలు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

ఇబిసి కాలనీలో పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని ఈబీసీ కాలనీలో పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం ఆదివారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఈబీసీ కాలనీలో పారిశుద్ధ్యం లోపించి ఉండడంతో, ముళ్ళ పొదలను, వీధులకు ఇరువైపులా పెరిగి పోయిన చెట్లు ను యంత్రాలు ద్వారా తొలగించారు. ఉప సర్పంచ్ కెఎం రాజా, పనులు చేయించారు.

తిరుపతి ఎమ్మెల్యేను కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-కలువాయి : ఆదివారం జనసేన పార్టీ తిరుపతి ఎమ్మెల్యే అయిన ఆరని శ్రీనివాసులుని ఈనెల 14 జరగబోయే పిఠాపురంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి తిరుపతిపార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు ఆయన ఇన్చార్జిగా నియమించిన సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గంలోని వెంకటగిరి బాలాయపల్లి రాపూరు కలువాయి మండలంలోని జనసేన నాయకులు తోట కృష్ణయ్య మరియు జల్లిరాజేష్ మరియు హరి ప్రసాద్, కొండాపురం కస్తూరమ్మ, గ్రంధి సురేష్, కలువాయి పవన్ మరియు శ్రీనాథ్ తిరుపతిలోని ఆయన నివాసులకు వెళ్లి అభినందనలు తెలిపారు.

తోటపల్లి గూడూరులో కాకాణి పర్యటన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లి గూడూరు మండలం, వరిగొండ గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా??కాకాణి గోవర్ధన్ రెడ్డి. .జ్వాలాముఖి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతనంగా ప్రతిష్ఠించిన నాగేంద్రుని దర్శించుకున్న కాకాణి. కూటమిపాలన బాగాలేదంటూ కాకాణి ముందు పెదవి విరిచిన ప్రజలు.మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రజలకు మేలు చేస్తే, కూటమిపాలనలో పచ్చ తమ్ముళ్లు తమ మేలు చేసుకోవడం తప్ప, ప్రజలను పట్టించుకోవడం లేదు. ఆడబిడ్డ నిధి,నెలకు1500/-లు ఇస్తానని ఇంతవరకు ఇవ్వకపోగా రెండవ వార్షిక బడ్జెట్లోనిధులు కేటాయించకపోవడం దుర్మార్గం.కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ భృతి నెలకు 3000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చి,బడ్జెట్ లో నిరుద్యోగ భృతి ఊసే లేకుండాచేయడం, నిరుద్యోగులను దారుణంగా మోసం చేయడమే.మహిళలు ఎదురు చూస్తున్న ఉచిత బస్సు ఎప్పటికీ వస్తుందో తెలియక, అగమ్యగోచరంగా మారిన పరిస్థితి. తల్లికి వందనం అన్నదాత సుఖీభవకు అర - కొరగా నిధులు కేటాయించడం చూస్తే, అర్హత కలిగిన లబ్ధిదారులను పక్కన పెట్టనున్నట్లు స్పష్టమైంది. ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పేరిట చంద్రబాబు మహిళలను మోసగిస్తున్నాడు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజలకు ఇచ్చిన హామీలు అధికభాగం దాదాపుగా అన్ని అమలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులకు, కార్యకర్తలకు, సానుభూతిపరులకు ఏ పని చేయరాదంటూ మాట్లాడిన చంద్రబాబు ముఖ్యమంత్రి పదవికి అర్హుడు కాదు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రాజకీయాల కతీతంగా, పార్టీల ప్రమేయమే లేకుండా,అన్ని వర్గాల ప్రజలకు పారదర్శకంగా పథకాలు అందించిన విధానాన్ని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ఎవ్వరికీ అన్యాయం జరిగినా,పోరాడు తాంతప్ప,విడిచిపెట్టం అని కాకాని అన్నారు.

ఉపాధ్యాయురాలి కుటుంబానికి బిటీఏ ఆర్థిక సాయం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ఉపాధ్యాయురాలి కుటుంబానికి భరోసాగా బి టి ఏ 1,00,014/- దాతృత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దర్గామిట్ట, నెల్లూరు నందు పని చేస్తూ అకాల మరణం చెందిన బి.అంకమ్మ కుటుంబ సభ్యులకు బిటిఏ నెల్లూరు జిల్లాశాఖ 1,00014/-రూపాయలు బిటిఏ రాష్ట్ర వ్యవస్థాపకులు నూకలపాటి. రమణయ్య ఆదివారం డైకాస్ రోడ్ ని మేడం ఇంటి నందు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి టీ ఏ కుటుంబ సభ్యులు ఆపదలో ఉన్నప్పుడు సహాయం చేయడం గొప్ప విషయం అని ,దీన్ని ఇంకా బలోపేతం చేసి సభ్యులకి ఇంకా ఎక్కువ మొత్తంలో ఆర్థిక సహాయం అందించాలని, మిగతా అన్ని విషయాల్లో కూడా సంఘం వారికి చేదోడు వాదోడుగా ఉండి ముందుకునడిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోజ్ కుమార్ , లక్ష్మయ్య జిల్లా, జిల్లా గౌరవాధ్యక్షులు చిన్నయ్య ,అధ్యక్షులు మణి సుబ్బు,ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్, సీనియర్ నాయకులు కరుణాకర్, జిల్లా కార్యదర్శి నరసయ్య , జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్,జిల్లా కార్యదర్శి ఖాజా రంతుల్ల, మహిళా కార్య దర్శి భాగ్యమ్మ, అంకమ్మ మేడం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మార్చి 9న 105 శంకుస్థాపనలు : ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ అర్బన్ డివిజన్ల నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిర్వహించారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాజీ మేయర్ భానుశ్రీ తదితరులతో కార్యకర్తల సమావేశంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఒకరోజు 105 శంకుస్థాపనలు ఉన్నాయని స్థానిక ప్రజలే శంకుస్థాపకులు చేస్తారన్నారు. ఉదయం 6:30 కే తొలి శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. 51 చోట్ల తానే స్వయంగా పాల్గొంటానన్నారు. 54 చోట్ల కూటమి పార్టీ నేతలతో కలసి తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొంటారు. కేవలం 60 రోజుల్లో ఈ పనులను పూర్తిచేసి, ప్రజలచేతే ప్రారంభోత్సవాలు చేస్తాం. రాష్ట్రానికే ఆదర్శంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని నిలుపుదాం అన్నారు. ఎక్కడా హంగు, ఆర్భాటాలు వద్దని మార్చి 9న కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకోండన్నారు. చరిత్ర సృష్టించే కార్యక్రమాన్ని మనం చేస్తున్నామని అని శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యకర్తల కష్టం, కన్నీళ్ల తనకు తెలుసునని కార్యకర్తల ప్రయోజనాలే తనకు ముఖ్యంమని వారికోసం ఎంతవరకైనా వస్తానన్నారు. ప్రజలకు పనికివచ్చే పనులు చేయాలన్నారు. రాజకీయ వేధింపులు వద్దు అని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భాష్యం పాఠశాలలో ఘనంగా
సైన్స్ యక్స్ పో నిర్వహణ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు జిల్లా ఏ.సి నగర్ లోని భాష్యం పాఠశాల నందు తిరుపతి జోనల్ ఇన్ ఛార్జ్ లక్ష్మణ్ రావు ఆదేశాలు మేరకుఆదివారం "ఇట్స్ మై సైన్స్" పేరుతో "సైన్స్ యక్స్ పో" ఘనంగా నిర్వహించారు. సర్.సి.వి. రామన్ కి నోబెల్ బహుమతి పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని పిల్లలు అద్భుతమైన సైన్స్ నమూనాలు ప్రదర్శించారు. దీనికి ముఖ్య అతిథిగా వి. శ్రీకృష్ణ ప్రసాద్ ఫిజిక్స్ లెక్చరర్, ప్రభుత్వ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్) విచ్చేశారు. మొదట రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సి.వి రామన్ పరీక్ష నిర్వహించి అందులో ప్రథమ, ద్వితీయ బహుమతులు ప్రదానం చేశారు. అద్భుతమైన నమూనాలనుతిలకించేందుకు తల్లిదండ్రులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ యొక్క ఆవశ్యకత ఈ కాలంలో సైన్స్ ఎంత అభివృద్ధి చెందిందో వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయ్

కుమార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రభుత్వ "ఎంపవరింగ్ ఇండియా యూత్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ ఇన్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ ఫర్ వికసిత్ భారత్ " అనే నేపథ్యం తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ , హెచ్ యం అస్మతాజ్ విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రమీల, కీర్తన, రూహీన్, సుమలత గారు, తదితర ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉపాధ్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్‌లో వర్ధుషా నెంబర్ వన్
:ఎమ్మెల్యే సోమిరెడ్డి కితాబు
హీరోయిన్ సందడి -జబర్దస్త్ టీం హంగామా
ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర -మనుబోలు: రియల్ ఎస్టేట్ రంగంలో వర్ధుషా సంస్థ నెంబర్ వన్ అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కితాబుఇచ్చారు.ఎమ్మెల్యే సోమిరెడ్డి చేతుల మీదుగా మనుబోలు హైవే కొండూరు సత్రం సమీపంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అదేవిధంగా లోగోను ఆవిష్కరించారు. ప్లే వుడ్ ప్రారంభోత్సవంలో జబర్దస్త్ టీం చేసిన సందడి హీరోయిన్ల సందడి ఆకట్టుకుంది. ముఖ్యంగా సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. రియల్ ఎస్టేట్ సంస్థ ఏర్పాట్లు అద్భుతంగా చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ వర్ధుషా రియల్ సంస్థ రియల్ రంగంలో అడుగు పెట్టిన కొద్ది రోజుల్లోనే మంచి పేరు తెచ్చుకుందని ఈ సంస్థలో లేవట్లు అనేకం ఉన్నాయని ఈ లేఔట్ ప్రత్యేకత హైవేకి దగ్గర్లో ఉన్న అన్ని వసతులు కలిగి ఉండడం సంతోషంఅన్నారు. .తన నియోజకవర్గంలో ఇలాంటి లేఔట్లు సంస్థ ఎండి వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హీరోయిన్లు నిధి అగర్వాల్, ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ వర్ధుష రియల్ ఎస్టేట్ కంపెనీలో ప్లాట్లు కొన్నవారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. హైవేపై రెండు అడుగుల దూరంలో ప్లాట్లు లభించడం అదృష్టంగా భావించాలన్నారు.అనంతరం ఎండి వాయుగుండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లేఅవుట్ ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే సోమిరెడ్డి కు రుణపడి ఉంటామని అన్నారు. అదేవిధంగా తమ సంస్థ ముందుకెళ్లేందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మండల వ్యాప్తంగా నాయకులు, జిల్లా వ్యాప్తంగా రియల్టర్లు పాల్గొన్నారు.

ఫిర్యాదుల దినోత్సవాన్ని ఉపయోగించుకోండి: తహశీల్దార్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: బుచ్చిరెడ్డి పాలెం మండల ప్రజలందరికి సోమవారం ఉదయము గం 10.00 లకు బుచ్చిరెడ్డిపాలెం మండల తహశీల్దార్ వారి కార్యాలయము నందు ప్రజా విజ్ఞప్తుల దినము నిర్వహించబడును. పై కార్యక్రమమునకు మండల స్థాయి అధికారులు అందరూ హాజరు అగుదురు. కావున మండల ప్రజలు తమ యొక్క సమస్యలు ఏమైనా ఉంటే మండల కార్యాలయము నందు జరిగే ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక నందు తమ సమస్యలు ఏమైనా ఉంటే అర్జీ రూపములో తెలియజేసి పై కార్యకారమమును సద్వినియోగము చేసుకోగలరు.

వేసవిలో తాగునీటి ఎద్దటి లేకుండా నివారణ చర్యలు చేపట్టాలి

సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ భాషా

విశాలాంధ్ర-మదనపల్లె:- వేసవిలో తాగునీటి ఎద్దటి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే షాజహాన్ భాషా తెలిపారు ఆదివారం తన నివాసంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఎంపీడీవో తాజ్ మసూర్ లతో వేసవిలో తాగే నీటి ఎద్దడి తలెత్తకుండా చేపట్టాల్సిన కార్యాచరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆదివారం నుండి రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో మసీదుల ప్రాంతంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలో వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తుకుంట ముందస్తు చర్యలు చేపట్టేందుకు అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగిందని, కొత్తగా బోర్లు డ్రిల్ చేయించడం పైపులైన్లు పునరుద్ధరించడం వంటి కార్యక్రమాలకు ప్రథమ ప్రాధాన్యత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చిన్న మహేష్, కమలామరి కృష్ణ, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జీవో నంబర్ 14 జారీ చేయడం పట్ల హర్షం

ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: పౌరసరఫరాల సంస్థ లో రాష్ట్రవ్యాప్తంగా మండల లెవెల్ స్టాక్ పాయింట్లలో పనిచేస్తున్న సుమారు 6000 మంది హమాలీలకు వివిధ అంశాలకు పెంచిన రేట్లు గత ఒప్పందం కంటే ప్రస్తుత ఒప్పందం ద్వారా 11 కోట్ల 80 లక్షల రూపాయలు అదనంగా హమాలీలకు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ది జి ఓ ఆర్ టి నెంబర్ 14 ను జారీ చేయడం పట్ల ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ హర్షం వ్యక్తం చేశారు .ఆదివారం స్థానిక మదనపల్లి సివిల్ సప్లయిస్ పాయింట్ వద్ద హమాలీలు సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఇప్పటివరకు కాలయాపన జరగడంతో రాష్ట్రవ్యాప్తంగా హమాలీలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించి. పోరాడి జీవో ను సాధించుకున్న హమాలీలందరికీ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా కమిటీ అభినందనలు తెలిపారు . హమాలీల కూలి రేట్లు క్వింటాల్ కు 25 నుండి 28 రూపాయలకు పెంచడం, స్వీటు రు 1300 నుండి 1500/ లకు , దసరా బోనస్ రు. 6000 నుండి 6500/ లకు, గన్నీ (బేల్ కు)రు 50 నుండి 55/లకు, పామాయిల్ బాక్స్ కు రు. 0.50 నుండి 0.75 పైసలు, ప్రతి ఎం ఎల్ ఎస్ పాయింట్ కు మంచినీటికి నెలకు 600 నుండి 1000/-లకు, ప్రతి హమాలీ కి మూడు జతల యూనిఫాం తో పాటు స్వీపర్ కు ప్రస్తుతం అమలవుతున్న వేతనంపై రు. 1000/-లు అదనంగా పెంచేందుకు ప్రభుత్వం అంగీకరించింది. అలాగే పెరిగిన కూలిరేట్లకు సంబంధించి 2024 జనవరి 1 నుండి ఎరియర్స్ చెల్లించేందుకు కూడా జీవోలో పేర్కొన్నారు. ఈ అగ్రిమెంటు రెండు సంవత్సరాలు కొనసాగుతుందని కూడా స్పష్టంగా జీవోలో పేర్కొన్నారు. అయితే యూనిఫామ్ టీచింగ్ చార్జీ గురించి జీవోలో పేర్కొనలేదు. టీచింగ్ చార్జి పెంపుదల విషయం కూడా అశ్రద్ధ చేయకుండా త్వరలో పెంచి ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో హమాలీలు అయూబ్, వీరాంజనేయులు, కుమార్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

మిట్స్ ను సందర్శించిన యుఎస్ఏలోని విశ్వవిద్యాలయం ప్రతినిధులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) కు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా లోని న్యూ హాంప్షైర్ లోగల నషువాలోని రివియర్ విశ్వవిద్యాలయం నుండి స్ట్రాటజిక్ గ్లోబల్ ఎంగేజ్మెంట్ డైరెక్టర్ బారిగా డే మిట్స్ కళాశాల ను సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ సందర్భన మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల మరియు రివియర్ విశ్వవిద్యాలయం, రెండు సంస్థల మధ్య విద్యా సహకా రాన్ని పెంపొందించడం, విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం మరియు భవిష్యత్ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం లక్ష్యంగా చర్చలు జరిగాయని ఆయన అన్నారు. ఉన్నత విద్యలో సహకార అవకాశాలు, అంతర్జాతీయ పరిశోధన కార్యక్రమాలు మరియు ప్రపంచ ఇమ్మర్షన్ కార్యక్రమాలను పెంపొంది చడం ఈ ఒప్పందం ముఖ్య ఉదేశ్యమని అన్నారు. విద్యార్థులకు ప్రపంచ విద్యా బహిర్గతం, సాంస్కృతిక అభ్యాసం మరియు అంతర్జాతీయ విద్య యొక్క ప్రయోజ నాలపై విలువైన అంతర్దృష్టులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, శిక్షణ నియామకాల అధిపతి వేణు చౌదరి, డీన్ అడ్మినిస్ట్రేషన్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ శ్రీమంత్ బసు మరియు సీనియర్ మేనేజర్ ఇంటర్నేషనల్ రిలేషన్స్ యు. విజయ లక్ష్మి, విభాగాధిపతులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై రీ సర్వే చేయండి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలంలోని అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములపై రీ సర్వే చేసి సమగ్ర విచారణ చేపట్టాలని తుది నివేదిక అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయము నుండి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు పటిష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో ఆదివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమ ఆధ్వర్యంలో పీలేరు తాహసిల్దార్ భీమశ్వరరావు పర్యవేక్షణలో అన్యా క్రాంతమైన ప్రభుత్వ భూములపై రీ సర్వే చేయడానికి ఆరు బృందాలుగా ఏర్పడ్డాయి. దీంతో పీలేరులో చర్చంశానియంగా మారాయిఈ సందర్భంగా మండలంలోని అన్యాక్రాంతమైన మరియు భూకబ్జాకు గురైన పీలేరు మండలంలో చోటు చేసుకున్న భూ ఆక్రమణలపై నిష్పక్షపాతంగా సర్వే చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రమా అన్నారు. సీఎంఓ కార్యాలయం నుంచి వచ్చిన సూచనల మేరకు జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాలతో ఆదివారం పీలేరు మండలంలో ఆరు బృందాల సభ్యులకు పీలేరు తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.పీలేరు, గూడరేవుపల్లె, ఎర్రగుంటపల్లె ముదుపులవేముల, దొడ్డిపల్లె, బోదుమల్లువారిపల్లె పంచాయతీల పరిధిలో సర్వే చేయాల్సిన భూములకు సంబంధించిన రికార్డులు, మ్యాప్లు సర్వే సిబ్బందికి అందజేశారు ఈ మేరకు సర్వే సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి సర్వే ప్రారంభించారు. తహసీల్దార్ భీమేశ్వరరావు ఉన్నారు.ఇది ఇలా ఉండగా పీలేరు ప్రాంతంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సుమారు 1400 కోట్ల రూపాయలు విలువ చేస్తే ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్నారని గతంలో అధికారులు సర్వేలు చేశారు ఎక్కడపడితే అక్కడ ప్రభుత్వ భూములు కబ్జాదారుల కోరల్లోకి వెళ్లడంతో ప్రస్తుతం సీఎంఓ కార్యాలయము నుండి హుటాహుటిన యుద్ధ ప్రాతిపదికన రీ సర్వే చేసి తుది నివేదిక పంపించాలన్న ఆదేశాలు ఉండడంతో కబ్జాదారుల గుండెల్లో గుబులు నెలకొంది.

మార్చ్ 14 భలో పిఠాపురం విజయవంతం చేయండి

జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్

విశాలాంధ్ర-మదనపల్లె: జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మార్చి 14న పిఠాపురంలో నిర్వహించబోతున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభ ను విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేష్ కోరారు. ఆదివారం స్థానిక మదనపల్లి జనసేన పార్టీ కార్యక్రమంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చరిత్రలో ఏ రాజకీయ పార్టీ సాధించినటువంటి 100% స్ట్రైక్ రేట్ తో 21- 21అసెంబ్లీ మరియు రెండు పార్లమెంట్లు గెలిచి దిగ్విజయం సాధించిన జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఒక పండుగల నిర్వహించడానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు మరియు ముఖ్యంగా రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు మార్చి 14న పిఠాపురం రావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. లక్షలాదిగా ప్రజలు జనసేన పార్టీ సానుభూతిపరులు పిఠాపురం తరలివచ్చి భారత దేశ రాజకీయ చరిత్రలో ఎప్పుడు జరగని విధంగా అత్యంత వైభవం గా ఈ ఆవిర్భావ సభ నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 14 కమిటీలు ఏర్పాటు చేసి వచ్చిన ప్రతి ఒక్కరికి ఏ ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు సమకూర్చే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని అన్నారు. పిఠాపురం ఆవిర్భావ సభకు వచ్చే ప్రతి ఒక్కరికి తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అలాగే అన్నమయ్య జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ ఆవిర్భావ సభకు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తరలి వెళ్లి ఆవిర్భావ సభ భారతదేశ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా దిగ్విజయం చేసి తీరుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ, వీర మహిళలు భవ్య ,శోభా, జనసేన పార్టీ నాయకులు రమణారెడ్డి, ఆంజనేయులు, ఆయాజ్, వాషింగ్ ,అశోక్ ,నాగేంద్ర పాల్గొన్నారు.

విశ్రాంతి ఉద్యోగులు సిద్ధంగా ఉండాలి

విశాలాంధ్ర- కలికిరి: స్థానిక మండల కేంద్రంలో ఆదివారం ఎంఈఓ కార్యాలయం దగ్గర షాదీ మహల్ నందు విశ్రాంతి కలికిరి మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు వేంపల్లి అబ్దుల్ ఖాదర్, వై ఆదినారాయణ రెడ్డి, సి సురేందర్ రెడ్డి, ల ఆధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగుల సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత గత మాసంలో విజయవాడలో జరిగిన విశ్రాంతి ఉద్యోగాల అంశాలపై చర్చించారు.

ఉపాధి హామీ పనులపై సమగ్ర విచారణ చేపట్టాలి

ఉపాధి పనులపై ఇంటర్నల్ ఆడిట్ ను కోరుతాం

విశాలాంధ్ర- పీలేరు : ఉపాధి హామీ పథకంలో భారీ స్థాయిలో అవకతవకలు చోటు చేసుకున్నాయని పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయని సమాచార హక్కు చట్టం అధ్యక్షులు.పీలేరు నియోజకవర్గం వై యస్ ఆర్ సీ నాయకులు మద్ది రాళ్ళ మల్లికార్జున. పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన రాజంపేట పార్లమెంటు సభ్యులు పీ.వీ. మిథున్ రెడ్డిదృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అందుకు ఎంపీ స్పందించి, అవినీతి అక్రమాలపై విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ (ఎం జీ ఎన్ ఆర్ ఈ జీ విభాగం) అధికారులకు లేఖ రాయగా, ఉపాధి హామీ నిధులు దుర్వినియోగం పై కేంద్ర ప్రభుత్వం స్పందించి, విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని పి ఆర్ అండ్ ఆర్ డీ డైరెక్టర్ ను ఆదేశిస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్ ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా పీ డీ ఒక్కొక్క బృందంలో ఏ పీ డీ, ఏ పీ ఓ, ఈ సీ, టి ఏ, సూపర్వైజర్ లతో నాలుగు (క్లస్టర్) బృందాలను విచారణ నిమిత్తం ఏర్పాటు చేశారు. కలికిరి మండలం పరిధిలో ఉపాధి నిధుల దుర్వినియోగం, స్కీం మార్గదర్శకాలను ఉల్లంఘించి, మ్యాన్ డేస్ స్థానంలో యంత్రాల ద్వారా పనులు చేపట్టినట్లు స్పష్టమైన ఆధారాలున్నాయని, బాధ్యులపై అవసరమైన చర్యలు తీసుకోవడానికి, కేంద్ర స్థాయి బృందంతో విచారణ జరిపించాలని, గౌరవ ఎంపీ గారు తమ లేఖలో కోరారు. అయితే ఉపాధి అవి నీతి పనుల పై తూ,, తూ,, మంత్రంగా విచారణ చేపట్టారని విమర్శలున్నాయి. విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు పంపిన నివేదికలు ఇంతవరకు బహిర్గతం కాలేదు. తనిఖీ లలో వచ్చిన నివేదికలను మండల స్థాయి అధికారులు గుట్టు చప్పుడు కాకుండా అతి రహస్యంగా ఉంచినారు.ఇది ఇట్లుండగా కలికిరి మండలము పరిధిలో గల 14 పంచాయతీలు దాఖలాలోని హ్యాబిటేషన్ వర్క్ (క్లస్టర్) ప్రకారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ"పథకము కార్యక్రమంలో భాగంగా జరిగిన వివిధ రకాలు పనులకు సంబంధించి 18వ రౌండ్ సామాజిక తనిఖీ బృందం వచ్చినది. ఆ బృందంలో ని అధికారులు యొక్క షెడ్యూలు ను, పేర్లును, హోదాలను, ఫోన్ నెంబర్లు ను, ఎస్. ఆర్. డి. కోడ్ వంటి వివరాలు రహస్యంగా ఉంచడం జరుగుతున్నది. సామాజిక తనిఖీ అనగా, సామాజిక తనిఖీ బృందం ఉపాధి పనులు పరిశీలనకు, వచ్చే ఒక్కరోజు ముందుగా గ్రామ స్థాయిలో టామ్ – టామ్ (దండోరా) ద్వారా సమాచారంను అందించి, నాలుగు కోడలిల వద్ద గోడ పత్రికలు అంటించి, గ్రామంలోని ప్రజలకు, ఉపాధి కూలిలకు అవగాహన కల్పించాలి. మండలంలో క్షేత్రస్థాయిలో జరిగిన పనులపై నిర్దేశిత అన్ని గ్రామ పంచాయితీలలో సామాజిక తనిఖీలు చేయాలి. సామాజిక తనిఖీలలో వచ్చిన నివేదికలను ప్రజలందరికీ బహిర్గతం చేయాలి. పనులు వద్దకు వెళ్ళి కొలతలు తీయాలి. పనుల్లో పాల్గొన్న కూలీలను కలిసి చెల్లింపులను నిర్ధారణ చేయాలి. మస్టర్ల లో కూలీల హాజరును సరి పోల్చుకోవాలి. పనులను క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యతను చూడాలి. ఉపాధి పనులపై సమగ్ర విచారణ జరపాలి. గతంలో జరిగిన తనిఖీల బృందంలు హడావుడి చేయడం, "కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు " మాదిరిగా ఏప్రిల్ 1- 2023 నుంచి మార్చి 31- 20 24 వరకు జరిగిన పనులపై జరిగే సామాజిక తనిఖీ బృందం కూడా వచ్చిన నివేదికలను గుట్టు చప్పుడు కాకుండా రహస్యంగా ఉంచితే, ఒత్తుడు లకు లొంగి, ఉపాధి అవినీతిపై తూ,,తూ,, మంత్రంగా విచారణ చేపట్టితే, తప్పుడు సంగతులతో, తప్పుడు(రికార్డులు) నివేదికలు సృష్టించినచో, సంబంధిత అధికారులను పైన ప్రజా ప్రయోజనాల రీత్యా కోర్టు నందు ప్రజావ్యాజ్యం దాఖలు, గౌరవ లోకాయుక్త కోర్టును, అలాగే స్టేట్ విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెం ట్ డైరెక్టర్ వారిని, గౌరవ సెంట్రల్ విజిలెన్స్ కమీషనర్ (సీ.వీ.సీ) కేంద్రంలో, క్వాలిటీ కంట్రోల్ అధికారులను ఆశ్రయిస్తామన్నారు.

అశ్వ, సింహ వాహనాలపై ఆదిదంపతుల వైభవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 10వ రోజైన ఆదివారం రాత్రి గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు అశ్వ వాహనం పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు సింహ వాహనం పైనా అధిష్టించి పురవిహారం చేశారు. కైలాసగిరి ప్రదక్షిణకు వెళ్లి సకల దేవతా గణాలకు వీడ్కోలు పలికిన ఆదిదంపతులు రాత్రి 8గంటల ప్రాంతంలో ఆలయానికి చేరుకున్నారు. కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత అశ్వ, సింహ వాహనాలపై పురవిహారం చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పురవీధుల్లో ఊరేగుతున్న ఆదిదంపతులను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

2030 నాటికి ఒక మిలియన్ విద్యార్థులను శక్తివంతంగా చేయాలి

అశోక్ హిందూజా

విశాలాంధ్ర-తిరుపతి: 2030 నాటికి 1 మిలియన్ విద్యార్థులను శక్తివంతం చేయాలనే ప్రతిష్టాత్మక ప్రణాళికలతో, హిందూజా ఫౌండేషన్ విద్యను మార్పుకు ఉత్ప్రేరకంగా కొనసాగిస్తోందని సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, మహారాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్ కూడా గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ మాట్లాడుతూ, "సనాతన దేశ సంస్కృతి విద్యలో భాగం కావాలన్నారు. ప్రత్యేక సంస్థలను సృష్టించడానికి కార్పొరేట్ ఇండియా విద్యలో పెట్టుబడి పెట్టాలని కూడా ఆయన కోరారు. హిందూజా కళాశాల కేవలం డీమ్డ్ విశ్వవిద్యాలయంగా మారడంతోనే ఆగకుండా, ప్రపంచ ప్రఖ్యాత సంస్థగా మారుతుందని ఆయన తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. హిందూజా ఫౌండేషన్ చైర్మన్ అశోక్ హిందూజా, మాట్లాడుతూ " కళాశాల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వెల్త్ మేనేజ్‌మెంట్‌లో కొత్త ప్రోగ్రామ్‌లను, క్లైమేట్ ఫైనాన్స్ ఎగుమతి-దిగుమతి నిర్వహణలో ప్రత్యేక కోర్సులను ప్రవేశపెట్టాలని యోచిస్తోందన్నారు. హిందూజా ఫౌండేషన్ అధ్యక్షుడు పాల్ అబ్రహం మాట్లాడుతూ, "అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఆధునిక సౌకర్యాలతో కూడిన అత్యాధునిక, బహుళ అంతస్తుల సౌకర్యాన్ని నిర్మించడానికి హిందూజా కళాశాల పునరాభివృద్ధి చెందుతోందన్నారు.

బోయకొండలో భక్తుల రద్దీ

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మను ఆదివారం దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో కర్ణాటక ఆంధ్ర తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు ఉదయం 6 గంటల నుండి క్యూ లైన్ నందు బార్లు తీరారు భక్తులకు త్రాగునీరు తీర్థ ప్రసాదాలు అందరికీ అందేలా ఈవో ఏకాంబరం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అలంకరణలు అర్చకులు భక్తులకు అమ్మవారిని దర్శనం కల్పించారు అర్చకులు గంగిరెడ్డి కృష్ణప్ప సుధాకర్ చిన్న గింగిరెడ్డి హరి ప్రసాద్ దాము రమణ బాబు పేద పండితులు గోవర్ధన్ వశిష్ట ఆల సిబ్బంది రామనాథం సుధాకర్ రెడ్డి కృష్ణారెడ్డి సూరి తాతయ్య మంజు విజయ్ రమణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసులకు
ప్రత్యేక యోగా కార్యక్రమాలు

విశాలాంధ్ర-చిత్తూరు: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లావ్యాప్తంగా మహిళా పోలీసులకు యోగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మణికంత చందోల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మహిళా ఉద్యోగులకు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడంలో యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం, ఒత్తిడిని తగ్గించడంలో ఉపయోగపడుతుందని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఈ తరహా కార్యక్రమాల ద్వారా మహిళలకు శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయరక్షణ సామర్థ్యాన్ని పెంపొందిం చడానికి దోహదపడతాయని ఎస్పీ తెలిపారు.

తారక రామానగర్‌లో సిమెంట్ రోడ్డును ప్రారంభించిన బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీలోని తారకరామానగర్ లో ఆదివారం ఉదయం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి స్థానిక మహిళలు స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రోడ్లు వేస్తామని మూడుసార్లు టెంకాయలు కొట్టి, హారతులు ఇచ్చి, ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోహినీ అలంకారంలో శ్రీ వేంకటేశ్వరస్వామి

విశాలాంధ్ర-తిరుపతి: జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఆదివారం ఉదయం 8 గంటలకు స్వామి వారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు, వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. బ్రహ్మోత్సవాలలో ఐదో రోజు ఉదయం సకల లోక కల్యాణకారకుడు అయిన శ్రీ వేంకటేశ్వరుడు దివ్యమోహినీ రూపంలో ఉత్సవమూర్తియై, తిరుచ్చిపై చిన్న కృష్ణుడు భక్తులను తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. ఆ దివ్య మోహినీ మాయాశక్తికి వశమైన జగత్తు వాహ్య వాహకభేదాన్ని గుర్తుంచు కోలేకపోయింది. కనుక శ్రీవారు జగన్మోహినియై పల్లకీలో కూర్చొని ఉంటారు. ఈనాటి శ్రీవారి మోహినీ అవతారం భౌతికంగా జగన్మోహకత్వాన్నీ, ఆధ్యాత్మికంగా మాయాతీతశుద్ధ సత్త్వస్వరూప సాక్షాత్కారాన్ని ఏక సమయంలోనే సిద్ధింపజేస్తుంది.

ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు ఉన్నారు.

నరువి హాస్పిటల్‌లో అత్యంత అరుదైన చికిత్స

- మెదడులో చిట్లి పోయిన రక్త నాళాలతో కోమాలో ఉన్న వ్యక్తికి 8గంటల పాటు చికిత్స చేసి విజయవంతం చేశాం

- మెడికల్ టీమ్ ను అభినందించిన డాక్టర్ జీవి సంపత్

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ లోని కుప్పంకు చెందిన 55ఏళ్ల వ్యక్తికి వేలూరు నరువి ఆసుపత్రిలో అత్యంత అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం భారత దేశంలోనే మొదటి సారి.ఈ సర్జరీలో పాల్గొన్న మెడికల్ టీమ్ ను నరువి ఆసుపత్రి చైర్మెన్ డాక్టర్ జీవి సంపత్ అభినందనలు వ్యక్తం చేశారు. చికిత్స పూర్తి చేసుకున్న రోగి పూర్తిగా కోలుకోగా, తన దిన చర్యను రొటీన్ గా కొనసాగిస్తున్నారు.ఈ సర్జరీదాదాపు 8గంటల పాటు చేపట్టారు. అత్యంత ప్రతిభావంతులైన డాక్టర్ల బృందం అత్యంత నాణ్యంగాను, ప్రత్యేక నాయకత్వంలో నిర్వహించారు.దీనిపై నరువి హాస్పిటల్స్ చైర్మెన్ డాక్టర్ జీవి సంపత్ విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కుప్పంకు చెందిన రోగి కొద్ది నెలల క్రితం వేలూరులోని నరువి ఆసుపత్రి చేరినట్లు తెలిపారు. తల వాచి పోవడంతో పాటు స్పృహ కోల్పోయి ఉన్నట్లు తెలిపారు. అతనిని పరీక్షించిన న్యూరో సర్జన్లు, కార్డియో సర్జన్లు, అనస్తీషియాల బృందం అతని పరిస్థితిపై చర్చించారని అన్నారు. తలలో మెదడు వద్ద నరాలు చిట్లి పోయి ఉండటంతో శస్త్ర చికిత్స చేయాలనే నిర్ణయానికి వచ్చారు. దీనికి గాను న్యూరో సర్జన్ డాక్టర్ పాల్ హెన్రీ నాయకత్వంలో డాక్టర్ భూపేష్ పుగళేంది, డాక్టర్ శివకుమార్, కార్డియో సర్జన్ డాక్టర్ వినాయక్ శుక్ల, డాక్టర్రే జార్జి, అనస్తీషియన్ డాక్టర్ శరవణన్, డాక్టర్ రాజశేఖర్ లతో టీమ్ ఏర్పడింది.ఈ సర్జరీ సమయంలో మెదడుకు వెళ్లే రక్తాన్ని శరీరంలోని హార్ట్-లంగ్ మెషీన్లకు మళ్లించారు. బ్లడ్ క్లాట్ కాకుండా దానికి తగిన ప్రత్యేకమైన మందులను అందజేసినట్లు తెలిపారు. దీంతో శరీరం 18డిగ్రీల ఉష్ణోగ్రతకు తగ్గింది. సాధారణంగా మనిషికి 36డిగ్రీల ఉష్ణోగ్రత అవసరం ఉంటుందని అన్నారు. శరీరం ఉష్ణోగ్రత తగ్గడం వల్ల మెదడకు రక్షణ కల్పించినట్లు చెప్పారు. మెదడుకు సర్జరీ పూర్తయిన తరువాత శరీరం సాధారణ ఉష్ణోగ్రతకు చేరుకుందని అన్నారు. గుండె పని చేయడం తిరిగి ప్రారంభించిందని చెప్పారు. రక్తం తిరిగి శరీరంలోని అన్ని విభాగాలకు ప్రసరణ కొనసాగించ బడిందన్నారు.కొద్ది రోజుల తరువాత మురళి పూర్తిగా కోలుకున్నాడని సాధారణ జీవనంలోకి వచ్చిన తరువాత డిశ్చార్జి చేసినట్లు తెలిపారు. ఇలాంటి సర్జరీ భారత దేశంలోనే తొలిసారిగా నిర్వహించినట్లు డాక్టర్ సంపత్ తెలిపారు.